# కథ పేరేమిటి?

ద్రోహం చేస్తున్నాను నన్ను నమ్మిన చక్రవర్తికి వ్యతిరేకంగా. రహస్యంగా ద్రోహం తలపెడుతున్నాను. నా ప్రేమకి. అధీనమయి పోతున్న మోహానికి పరాయిత్తమయిన దానిని పొందాలనే తపనికి, నిత్యం నిముషనిముఖం కలిగే నూతన వివిధరాగ వర్ణాను బంధాలకి. తీయని అనుభవాల మత్తుకి, నన్ను నేను నిగ్రహించుకోలేక పాపమనే ఆలోచన లేక. భగవంతుణ్ణి నరకాన్నీ పూర్తిగా విస్మరించి వర్తిస్తున్నాను.

సైరా! శాపం పొంది మనుషుల మధ్య బ్రతుకుతున్న సుందర దేవతా స్త్రీ

ఆ దివ్యసుందర విగ్రహం. యుగాలుగా తపస్సుచేసి సంతరించుకున్న ఆ అందం. లావణ్యం. అద్భుతమయిన కాంతితో వెలిగే రెండు నక్షత్రాల్లాంటి ఆ కళ్ళు. అధికమయిన ఆకర్షణ నన్ను పూర్తిగా వశంతప్పేటట్లు చేస్తూంటే స్నేహధర్మం, చక్రవర్తి ఎట్లా గుర్తొస్తాడు.

ఒకటే ఆలోచన. ఆమెను ఎలా సొంతం చేసుకోవాలి?

చక్రవర్తి బంధంనుంచి ఆమెనిఎలా తప్పించాలి?

ఇది సాధ్యమా అనే ఆలోచన. కలగడంలేదు కానీ సైరాని చక్రవర్తికి తెలియకుండా రహస్యంగా, చీకటిలో, ఈ కొండలనీ అడవిని దాటించి దూరంగా ఎక్కడికయినా తీసుకు పోవాలి- అనేతలంపు మాత్రం బలంగా పదేపదే కలుగుతోంది.

"ఇదితప్పు, చాలాపాపం మరొకరి భార్య" అనే వివేకం నశించిపోయింది. ఆమె ఆకర్షణలో. మోహంతో లోకం వివరంగాకనపడటంమానేసి అన్నీ ఆమె రూపమేవింతఅందాలతోఅగుపిస్తుంది

శబ్దంఅయితే వెనుదిరిగి చూశాను. ఆమె. నా ఆరాధ్యదేవత సైరా.

పక్కునవ్వుతూ అంది. "ఏమిటి. తపస్సుచేస్తున్నారా?"

అవును అన్నాను. ఎవర్నిగురించి అంటే-

నీ గురించె— అనబోయి వూరుకున్నాను.

రండి బయటికి వెళదాం అంది.

ఆమెతో దూరంగా. దిగువగా వున్న చిన్నవాగు దగ్గరికివచ్చాను. దారి పక్కనున్న అడవి పువ్వులుకోస్తూ, గాలిలోకి ఎగరేస్తూ, నవ్వుతూ, వెళ్ళి ఎత్తయిన రాయిమీద కూర్చుంది. రాయి పక్కగా ప్రవహిస్తూ వాగు.

ఈ యేరుచూడండి, ఎప్పుడూ ఏదో పని వున్నట్లు వేగంగాపోతూవుంటుంది. మధ్యలో కొండరాళ్ళకి తగులుకొని గాలిలోకి ఎగురుతున్న నీటి తుప్పరలు ఎండ కాంతిలో వింతరంగుల ముత్యాల్లా మెరుస్తూ వుంటాయి. దూరంగా వున్న ఆ కొండలమీద క్రిందనుంచి పైవరకూ పేర్చినట్లున్న ఆ చెట్లు, గూరు తెలిసిన పక్షులశబ్ధములు మెల్లిగాకదులుతున్న మబ్బులు ఆకాశం, పడమటి కొండలలోకి జారిపోతున్న సూర్యుడి ఆఖరుకిరణాల కాంతిచూస్తూ. ఈ ప్రశాంతమైనచోటులో జీవిత మంతా గడిపేయచ్చు అనిపిస్తుందినాకు. ఈ ప్రకృతి అందాలు మీ కేమనిపించటం లేదూ? ప్రశ్నిస్తు అంది సైరా.

ఆమె మొహంలో సౌందర్యాన్ని దర్శించి ఆనందం గమనించాను.

ఆమె ప్రశ్నకి సమాధానంగా "ఈ వింత రంగులఅందాల్ని అనుభవించాలనుంది. కానీ నాకది సాధ్యమా? అన్నాను.

సాధ్యమే కానీ అనుభవించాలని ఆరాటమెందుకు? ఆనందిస్తే చాలదూ?" అంది.

చూసి ఆనందించడం కన్నా అనుభవించడం లోనే కదా తృప్తి

అది అవివేకం అంది నా మాటలకి సమాధానంగా ఎటోచూస్తూ తర్వాత మాటల్లేవు. క్షణాలు గడుస్తున్నాయి ఏవో ఎప్పటివో ఆలోచనల మధ్య మునిగిపోతుంది సైరా.

యింతటి అందమయిన భార్యని వదలిపెట్టి అడవి జంతువులకోసం ఆరాట పడతాడు చక్రవర్తి. వేటతప్ప అతనికి యిష్టాన్ని. ఆనందాన్నీ కలిగించేది చూడకుండా ఒదిలే స్వభావం కాదతనిది. చాలా వింతమనిషి,

ఎండాచాలా పల్చబడి పోయింది. సంధ్య కమ్ముకుంటోంది ఆకాశంలో పక్షులు గుంపులుగా గూళ్ళకి చేరు కుంటున్నాయి! వెళదాంపద అన్నాను,

లేచి రాయిమీదనుంచి దిగబోతూ జారితూలి పడబోతే రెండుచేతులతో

(తరువాయి 18వ పుటలో)

# "సైరా"

(6వ పుట నుండి)

ఆమెభుజాలు పట్టుకున్నాను. నామీదకి పూర్తిగా ఒరిగిపోయి ఆమె ఎత్తయిన ఆమెరొమ్ములు నావక్షానికి అదుముకుపోయినాయి, అప్రయత్నంగా నా చేతులు ఆమె భుజాలమీద నుంచి సన్నని ఆమె నడుముమీదికి జారి. చుట్టుకునీ, బిగుసుకుంటున్నాయి. తలెత్తి నాకళ్ళలోకి చూసింది. అ కళ్ళలో వింతఅర్ధం ఆమె వెచ్చని నిశ్వాస నా చెంపల్ని కాల్చింది

ఏమవుతుందో యిది కలో-నిజమో తెలియటంలేదునాకు అంతా క్షణాల్లో చటుక్కున నన్ను ఒదిలించుకుని, నిశ్శబ్దంగాముందుకు అడుగు వేస్తోంది నాకు తెలియని ఏదో వింత అనుభూతి భావన సిగ్గూ ఆవరించుకుంటున్నాయి నాకు.

ఫారెస్టు బంగ్లా మలుపులో విడిపోయే ముందు ఆగి అంది—నాకో సహాయం చేయగలుగుతారా? అనితప్పకుండా ఏంచేయాలి? అన్నాను. ఆమె అందాలరాశి నన్ను కొండమీదనుంచి దూకమన్నా అలాగే నసే పరిస్థితిలో వున్నా నేను

ఇప్పుడు కాదు ఆ సమయం వచ్చినపుడు నేనే చెపుతాను గుడ్ నైట్ అని ఎత్తయిన చెట్లకిందనుంచి పరచుకున్న చీకటిలో నడచి వెళ్ళిపోయింది,

రాత్రి నిద్రలేదు నాకు. సైరా నా నుంచి ఆశించేసహాయం ఏమిటి? అంతుపట్టలేదు ఆలోచనలతోనే రాత్రిగడచిపోయింది

స్నానం భోజనం సైగారాలుము ంచేటప్పటికి పదిన్నర దాటింది.

బయట జీపుశబ్దం అతర్వాత చక్రవర్తి ఏలికోస్తూ యింకా రెడీకాలేదు నాకుతెల్సు. మీ కుర్రవాళ్ళకి బద్ధకం ఎక్కువని అన్నాడు.

నవ్వి అతన్తో బయల్దేరి ఆ ఫీసుకొచ్చాను.

అడవిలో రహస్యంగా అనుమతి లేకుండా చెట్లను పడగొట్టిన వాళ్ళని విచారించడంతోను, చుట్టు పట్లున్న గూడాలలోని విశేషాలను తెలుసుకోవడంతోను మధ్యాహ్నంగడచిపోయింది.

మూడు గంటలకి రాహుల్ చక్రవర్తి నమ్మినబంటు వచ్చి చెప్పాడు, దూరంలో వున్న ఒక గూడెంలో రాత్రిళ్ళు ఓ పులివచ్చి చాలాఅలజడిని ప్రమాదాన్ని కలిగిస్తున్నదని.

విపరాలు పూర్తిగా తెలుసుకోవడానికి వెళ్ళాడు చక్రవర్తి

నిన్నటి సంఘటనగుర్తుకువచ్చి వింత అనుభూతిలో మునిదిపోయాను. ఒకటే బాధ, ఆమె అందమయిన పెదాల్ని ఎందుకు ముద్దుపెట్టుకోలేకపోయానా? అని ఆలోచనల మధ్య గుర్తుకొచ్చింది సైరా నా నుంచి ఆశించే సహాయం ఏమయి వుంటుంది?

ఆలోచనలతోనే సాయంత్రం వరకూ గడిచింది. చక్రవర్తి యింకా రాలేదు. బయట చెట్లనినరికి. చేసిన చిన్న మైదానంలోకి వచ్చాను సిగరెట్ వెలిగించి. గాలిమధ్యకి పొగవదుల్తూ మళ్ళీ ఆలోచనలో పడ్డాను.

ఓ చిన్నరాయివచ్చి పైనబడేసరికి ఉలిక్కిపడి వెనక్కి చూశాను

మైదానం మధ్య గాలికి చెదరి మొహం మీద పడుతున్న ముంగురులు సవరించుకుంటూ నవ్వుతెరలమధ్య సైరా ఏమిటి. మళ్ళీ తపస్సుమొదలా? నవ్వు ఆపి ఆ ది ఎవరిగురించి! నీ గురించే-అనబోయి మానేసి ఒక దేవత గురించి అన్నాను.

ఎందుకు?

నన్నెప్పుడూ విడువకుండా కలకాలం నాతో వుండమని అడిగేందుకు -ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాను

చాలా స్వార్ధంనిండిన కోరికఅంటూ వొత్తయిన గడ్డిమీద కూర్చుని మళ్ళీ అంది లాభంలేదు మరొకకోరిక కోరుకోవడం మంచిది.

యింక కోరికల్లేవు అంటూ నేను కూర్చున్నాను క్షణం తర్వాత చూస్తే యిందాకటి ప్రసన్నత రంగులేదు.

నా మాటల్లోని శ్లేషార్థం. నా లోని కోరిక అర్ధమయిందేమో!

మైదానానికి ఆ చివరనుంచి చిన్న చిన్న కట్టెలమోపులు నెత్తినపెట్టుకొని కొండజాతి స్త్రీలు పోతున్నారు.

చెట్ల తలలమీద, ఎగురుతున్న పక్షుల వెనుక, కడుపుతోనున్న స్త్రీలా మెల్లిగా కదులుతున్నాయి మేఘాలు

ఇలాంటి చోట, మన మనస్సునీ అనురాగాన్ని ఆనందాన్ని బాధని పంచుకునే ఒక ఆత్మీయుడు చక్కని స్నేహితుడు వుంటే బాగుంటుంది కదూ ? అంది,

అమెమాటలు అర్ధ కాలేదు నాకు.

తిరిగి అంది: ఇక్కడి కొండల్లో మైదానంలో, వాగుపక్కన కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ తమాషాగా ఒకరికొకరు తరుముకుంటూ పరుగెడుతూ అలసిపోయి, ఎక్కడో ఒకచెట్టునీడలో కూలబడి ఒకరి ప్రక్కనఒకరు, ఒకరిమీదఒకరుఒరిగి ఆయాసంతీర్చుకుంటూఒకరికళ్ళలోకిఒకరు చూచుకుంటూ ఒకే భావనతోనూ ఆశతోనూ, తృప్తిగా శాంతిగా బ్రతుకంతా గడిపేసేందుకు ఒక ప్రేమికుడో..., స్నేహితుడో కావాలనిపిస్తోంది నాకు

[సశేషం]